అద్దె బస్సులే ఆధారం

- కాలం చెల్లిన బస్సులే అధికం
- ఐదు దశాబ్దాలైనా అభివృద్ధికి చర్యలు శూన్యం
- కలగానే దూర ప్రాంతాలకు సర్వీసుల ఏర్పాటు
- ఇదీ నూజివీడు ఆర్టీసీ బస్‌స్టాండ్ పరిస్థితి

నూజివీడు: నూజివీడు డిపోపై ఆర్టీసీ ఉన్నతాధికారులు చిన్న చూపు చూస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. 55 ఏళ్ల కిందట ఈ డిపోను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ డిపోకు అద్దె బస్సులు, కాలం చెల్లిన బస్సులే దిక్కుగా మారాయి. నూజివీడు డిపో నుంచి హైదరాబాద్, శ్రీశైలం, తిరుపతి, బెంగళూరు వంటి దూర ప్రాంతాలతో పాటు విజయవాడ, మచిలీపట్నం, ఏలూరు, గుడివాడ, చింతలపూడి, మైలవరం తదితర రూట్‌లలో బస్సు సర్వీసులు తిరుగుతున్నాయి. నూజివీడు నుంచి విజయవాడకు నాన్‌స్టాప్ సర్వీసులు ఒకప్పుడు 12 వరకు ఉండగా ఇప్పుడు ఆరు సర్వీసులు మాత్రమే తిరుగుతున్నాయి. సర్వీసులను పెంచాల్సింది పోయి రానురాను తగ్గించేస్తున్నారు.

80 బస్సుల్లో అద్దె బస్సులు 29..

ఈ డిపోలో మొత్తం 80 బస్సులు ఉండగా వాటిలో అద్దె బస్సులు 29 ఉన్నాయి. వీటిలో సూపర్ లగ్జరీ సర్వీసులు, ఎక్స్‌ప్రెస్ సర్వీసులు, పల్లె వెలుగు సర్వీసులు ఉన్నాయి. పల్లె వెలుగు సర్వీసులుగా అద్దె బస్సులను తిప్పడం వల్ల డిపోకు నష్టం తప్ప


నూజివీడు బస్ స్టాండ్

లాభం ఏమీ లేదనేది కార్మికులు పేర్కొంటున్నారు. హైదరాబాద్‌కు 11, నాన్‌స్టాప్‌లుగా 6, ఎర్రగొండపాలేనికి 8, బెంగళూరుకు 2, వైజాగ్‌కు 1, శ్రీశైలానికి 2 సర్వీసులు చొప్పున దూర ప్రాంతాలకు నడుపుతున్నారు.

దూర ప్రాంతాలకు సర్వీసులేవి ?

నూజివీడు డిపో నుంచి హైదరాబాద్, బెంగళూరు, వైజాగ్‌కు తప్పితే దూర ప్రాంతాలకు సర్వీసులు నడపడం లేదు. ఎంతో కాలం నుంచి భద్రాచలానికి బస్సు సర్వీసు కావాలని ప్రజలు కోరుతున్నారు. 15 ఏళ్ల కిందట భద్రాచలానికి నడిచే సర్వీసును అప్పట్లో నిలిపివేశారు. గతంలో తిరుపతికి రెండు సర్వీసులు ఉండేవి, ఆ తరువాత తిరుపతికి వెళ్లే సర్వీసులను కూడా తొలగించారు. మాచర్లకు సర్వీసుకు అనుమతి వచ్చినప్పటికీ ఏర్పాటు చేయడం లేదు. చీరాల, నంద్యాల, కర్నూలు, వరంగల్ వంటి దూర ప్రాంతాలకు సర్వీసులు ఏర్పాటు చేయాలనే డిమాండ్ ప్రజల నుంచి వస్తున్నప్పటికీ ఆర్టీసీ ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు.

ఎక్కువ సర్వీసులు కాలం చెల్లినవే

ఏదైనా ఒక బస్సు గరిష్టంగా 15 లక్షల కిలో మీటర్లు మించి తిరగకూడదనేది నిబంధన. నూజివీడు డిపోలో మాత్రం 50 ఆర్టీసీ బస్సులు కాగా, వాటిలో పల్లె వెలుగు సర్వీసులుగా తిరిగేవి అధికంగా ఉన్నాయి. వీటిల్లో 15 లక్షల కిలో మీటర్లు పైగా తిరిగిన బస్సులు ఎక్కువే ఉన్నాయి. ఇతర డిపోల్లో లగ్జరీ, సూపర్ లగ్జరీ సర్వీసులుగా ఐదారు లక్షలు తిరిగిన తరువాత దాని బాడీ మార్చి ఈ డిపోకు పంపడం తప్పితే నూతన బస్సులు మాత్రం ఇవ్వడం లేదు. ఇచ్చినా అద్దె బస్సులే వస్తున్నాయి. ఈ డిపోలో డ్రైవర్లు, కండక్టర్లు కలిపి దాదాపు 230 మంది వరకు పని చేస్తున్నారు.

ఇబ్బంది లేకుండా తిప్పుతున్నాం



ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండానే సర్వీసులను తిప్పుతున్నాం. నూజివీడు–విజయవాడ మధ్య నాన్‌స్టాప్ సర్వీసులను తిప్పుతున్నాం. హైదరాబాద్‌కు ఇంద్ర, సూపర్ లగ్జరీ బస్సులను నడపడంతో పాటు ఎప్పుడూ కండిషన్‌లోనే ఉంచుతున్నాం.

–సీహెచ్ సూర్య పవన్‌కుమార్, ఆర్టీసీ డీఎం, నూజివీడు

ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

- నేటి నుంచి ప్రథమ సంవత్సర పరీక్షలు
- పట్టణంలో ఐదు పరీక్ష కేంద్రాల ఏర్పాటు

నూజివీడు: ఇంటర్ పరీక్షలను శనివారం నుంచి నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పట్టణంలోని మడుపల్లి తాతయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ శారదా జూనియర్ కళాశాల, సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల, శ్రీ సిద్ధార్థ జూనియర్ కళాశాల, వాగ్దేవి జూనియర్ కళాశాల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం 2,038 మంది, ద్వితీయ సంవత్సరం 1,450 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ప్రశ్నపత్రాలు ఇప్పటికే పోలీస్ స్టేషన్‌లలోని స్టాకు పాయింట్‌కు చేరుకున్నాయి. పరీక్ష కేంద్రాలకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్‌లను, డిపార్ట్‌మెంట్ అధికారులను, ఇన్విజిలేటర్లను నియమించారు.

ఒక్క నిమిషం లేటయినా..

ఇంటర్ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తారు. విద్యార్థులు పరీక్ష కేంద్రం వద్దకు 8.30 గంటల కల్లా చేరుకోవాలి. తొమ్మిది గంటల తరువాత పరీక్ష కేంద్రంలోకి అనుమతించమని ప్రశ్నపత్రాల కస్టోడియన్ బి. శ్రీనివాస్ తెలిపారు. ఈ దఫా అన్ని పరీక్ష కేంద్రాల్లోని ప్రతి రూమ్‌లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షలు జరుగుతున్న తీరును జిల్లా ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించేలా ఏర్పాట్లు చేశారు. ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్‌లకు సైతం తమ ఫోన్‌లను తీసుకురావడానికి అనుమతి లేదు.

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ విధించడంతో పాటు పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఏఎన్ఎంలను నియమించడంతో పాటు మంచినీటి వసతిని, ఇతర సదుపాయాలను ఏర్పాటు చేశారు.


ఇంటర్ పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసిన మడుపల్లి తాతయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల

ఇంటర్ పరీక్ష కేంద్రం మంజూరు

చాట్రాయి: చాట్రాయిలో ఇంటర్ పరీక్షా కేంద్రం మంజూరైందని వికాస్ కాలేజీ ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక వికాస్ కాలేజీలో ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిందని, ఈ కేంద్రంలో చిన్నంపేట జూనియర్ కాలేజీ, చాట్రాయి వికాస్ కాలేజీకి చెందిన 150 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని చెప్పారు.

ఏర్పాట్లు పూర్తి

మైలవరం: శనివారం నుంచి జరుగనున్న ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ రాధాకృష్ణ శుక్రవారం తెలిపారు. మైలవరం వీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలకు 227 మంది, ద్వితీయ సంవత్సరం 227 మంది, లిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్‌కు 134, ద్వితీయ సంవత్సరం 126 మంది విద్యార్థులు, ఎస్వీఆర్జీలో మొదటి సంవత్సరం 194, ద్వితీయ సంవత్సరం 188 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు వివరించారు.

క్లుప్తంగా

ముగిసిన సిలువగట్టు తిరునాళ్ల



నూజివీడు: పాపులను రక్షించేందుకు వచ్చిన ఏసుక్రీస్తు మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని విజయవాడ పీఠాధిపతి మహాఘన తెలగతోటి జోసఫ్ రాజారావు అన్నారు. సిలువగట్టు తిరునాళ్ల శుక్రవారం రాత్రితో ముగిశాయి. పట్టణంతో పాటు ఆగిరిపల్లి, నూజివీడు, ముసునూరు మండలాలకు చెందిన వందలాది మంది క్రైస్తవులు తరలివచ్చారు. సిలువ గట్టు వద్ద దివ్య బలిపూజ నిర్వహించారు. జోసఫ్ రాజారావు దివ్య బలిపూజ నిర్వహించి క్రీస్తు సందేశాన్ని అందించారు. మరియదళ సభ్యులు క్రైస్తవగీతాలు ఆలపించారు. సిలువగట్టు పుణ్యక్షేత్ర రెక్టార్ రెవ.ఫాదర్ గొర్రుముచ్చు జోసెఫ్, వికార్ ఫోరెన్ రెవ. ఫాదర్ లాం జయరాజు, రెవ.ఫాదర్ పెయ్యల మరియదాసు, రెవ. ఫాదర్ పేరం శివదత్తు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ఇబ్రహీంపట్నం: వాహన చోదకులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఇబ్రహీంపట్నం సీఐ ఎ.చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రవాణా శాఖ రూపొందించిన ట్రాఫిక్ నూతన జరిమానాలు మార్చి ఒకటి నుంచి అమలులోకి రానున్నందున జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. వాహనదారులు తమ వాహనాల రికార్డులను దగ్గర ఉంచుకోవాలని, ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ట్రాఫిక్ ఎస్ఐ లక్ష్మణరావు పర్యవేక్షణలో వాహనాల తనిఖీలు జరుగుతాయని చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై నూతన రవాణా చట్టం 2019 మేరకు భారీగా జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

ఉపాధ్యాయుడు ప్రసాదరావుకు సన్మానం



చాట్రాయి: తాము చేసే వృత్తిలో ప్రతి ఒక్కరూ ప్రజల మన్ననలు పొందాలని ఎంఈఓ-1 సర్వేశ్వరరావు అన్నారు. మండలంలోని పోలవరం కేపీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు పగుట్ల ప్రసాదరావు పదవీ విరమణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సర్వేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని చెప్పారు. అనంతరం ప్రసాదరావు దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 ఎస్‌వీ బ్రహ్మచారి, హెచ్ఎం ఆర్.నాగేశ్వరరావు, మరిడి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): సైన్స్ ద్వారానే శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధ్యమని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.శ్రీనివాస్, మురళీధర్ అన్నారు. కొండపల్లి జేవీవీ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ప్రముఖ సర్జన్ డాక్టర్ మామిడి సీతారామారావు మాట్లాడుతూ విద్యార్థులు మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలకు పుస్తకాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన మ్యాజిక్ ఆకట్టుకుంది. జేవీవీ జిల్లా అధ్యక్షుడు మురళీమోహన్, ఉపాధ్యక్షుడు కామేశ్వరరావు, రాష్ట్ర సభ్యుడు చింతా రవి స్థానిక కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రేపటి నుంచి అధ్యయనోత్సవాలు

తిరువూరు: స్థానిక శ్రీరాజ్యలక్ష్మి సమేత రంగనాయకస్వామి ఆలయంలో మార్చి 2 నుంచి స్వామివారి కల్యాణోత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ ధర్మకర్త దారా రంగారావు తెలిపారు. మార్చి 2, 3, 4 తేదీల్లో నమ్మాళ్వార్ల అధ్యయనోత్సవాలు ప్రతి రోజూ సాయంత్రం 6 గంటలకు నిర్వహిస్తామని, భక్తులు పాల్గొనాలని కోరారు.

సివిల్ సప్లయీస్ గోదాము తనిఖీ

విస్సన్నపేట: విస్సన్నపేటలోని పౌరసరఫరాల శాఖ మండల స్థాయి స్టాక్ పాయింట్‌ను తిరువూరు ఆర్డీఓ మాధురి శుక్రవారం తనిఖీ చేశారు. గోదాములోని రేషన్ బియ్యం ఇతర సరుకుల స్టాకు వివరాలను పరిశీలించారు. స్టాక్ పాయింట్‌లోని నిల్వలకు, రిజిస్టర్లలో నమోదు చేసిన వివరాలతో సరిచూసి సిబ్బందికి సూచనలిచ్చారు. సకాలంలో చౌకధరల దుకాణాలకు నిత్యావసర సరుకులను తరలించాలని ఆదేశించారు.

జీవాల మందులు అందుబాటులో ఉంచాలి

విస్సన్నపేట: జీవాలకు వచ్చే సీజనల్ వ్యాధుల నివారణకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని సీపీఎం మండల కార్యదర్శి వి. నాగరాజు డిమాండ్ చేశారు. విస్సన్నపేట పశువుల ఆసుపత్రిలో జీవాలకు అవసరమైన వ్యాక్సిన్లు, మందులు సరఫరా చేయకపోవడంపై సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం రైతులు ఆందోళన నిర్వహించారు. అన్ని మందులు, వ్యాక్సిన్లు పశువుల ఆసుపత్రిలో ఉచితంగా అందజేయాలని కోరుతూ వైద్యాధికారికి వినతిపత్రం సమర్పించారు. సీపీఎం పట్టణ కార్యదర్శి జ్ఞానరత్నం, ఏడుకొండలు, సీఐటీయూ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

టైలర్ల సమస్యలు పరిష్కరించాలి

తిరువూరు: టైలర్స్ దినోత్సవ సందర్భంగా తిరువూరులో శుక్రవారం టైలరింగ్ వృత్తిదారులు ప్రదర్శన నిర్వహించారు. చీరాల సెంటరు నుంచి ప్రధాన వీధుల మీదుగా షాదీఖానా వరకు ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ టైలర్లు ఎదుర్కొనే సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులు, టైలర్లు పాల్గొన్నారు.


తిరువూరులో ప్రదర్శన నిర్వహిస్తున్న టైలర్లు

టైలర్లకు పింఛన్ ఇవ్వాలని వినతి

చాట్రాయి: దర్జీల జీవితాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం పింఛన్ సౌకర్యం కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము ఆనందం విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండలంలోని చిన్నంపేట గ్రామంలో నిర్వహించిన టైలర్స్ డే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళలు ఇంటి వద్ద మిషన్ కుట్టుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. రెడీమేడ్ దుస్తులు అందుబాటులోకి రావడంతో టైలరింగ్ వృత్తికి ఆదరణ తగ్గిపోయిందని చెప్పారు. టైలర్స్‌కి పింఛన్ అందించి సాయం చేయాలని, ఉచితంగా కుట్టు మిషన్లు ఇవ్వాలని కోరారు.


చిన్నంపేటలో టైలర్స్ దినోత్సవంలో పాల్గొన్న టైలర్లు

- **నూజివీడు:** యూనియన్ పటిష్టంగా ఉంటేనే దర్జీల సంక్షేమం సాధ్యమవుతుందని టైలర్స్, వర్కర్స్ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు ఎండీ రఫీ అన్నారు. టైలర్స్ డే సందర్భంగా పట్టణంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. కుట్టు మెషిన్‌ను కనుగొన్న విలియమ్ హోవే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. టైలర్ మల్లెపూడి నాగరాణిని సన్మానించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు దాసిరెడ్డి అనిల్‌కుమార్, సెక్రటరీ షేక్ షబ్బీర్ పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన

కిలేశపురం(ఇబ్రహీంపట్నం): కిలేశపురంలో అంగనవాడీ కార్యకర్తలకు మానసిక ఆరోగ్యంపై వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వాసవ్య మహిళా మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ రామారావు మాట్లాడుతూ వివిధ గ్రామాల్లో అంగన్‌వాడీ సిబ్బంది ద్వారా 450 మంది మానసిక అనారోగ్యాలకు గురైన వారిని గుర్తించి కౌన్సెలింగ్, వైద్యం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేశామని వివరించారు. మానసిక ఆరోగ్యం దెబ్బతింటే శారీర ఆరోగ్యంపై ప్రభావం పడుతుందన్నారు. పలువురు ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగనవాడీ సిబ్బంది పాల్గొన్నారు.


మానసిక అనారోగ్యానికి గురైన వారికి సేవలు అందిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీలు

70 మందికి నేత్ర వైద్య పరీక్షలు

కాకర్ల(తిరువూరురూరల్): సుంకర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాకర్లలో శుక్రవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. నిడదవోలు లయన్స్ క్లబ్ నేత్ర వైద్యశాల వైద్యులు 70 మంది రోగులను పరీక్షించి అవసరమైన వారికి మందులు అందజేశారు. శస్త్రచికిత్స అవసరమున్న వారిని గుర్తించి నిడదవోలుకు తరలించారు. ఆపరేషన్ అనంతరం ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ట్రస్ట్ ఆర్గనైజర్లు సుంకర సూర్యప్రకాశరావు, కృష్ణమోహనరావు పర్యవేక్షించారు.

నూతన ఆవిష్కరణలతో ప్రగతి

ఎంపీపీ లక్ష్మీతిరుపతమ్మ

జి.కొండూరు: నూతన ఆవిష్కరణలతో ప్రగతి సాధ్యమని, విద్యార్థులు ఆ దిశగా కృషి చేయాలని ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ అన్నారు. జాతీయ సైన్సు డే ను పురస్కరించుకొని స్థానిక వివేకానంద ఇంగ్లిష్ మీడియం హైస్కూల్లో శుక్రవారం నిర్వహించిన సైన్సు ఎగ్జిబిషన్‌ను ఎంపీపీ పరిశీలించారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాల విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ మాట్లాడుతూ పాఠశాల దశ నుంచి విద్యార్థులు సైన్సుపై ఆసక్తిని పెంచుకోవడం వల్ల భవిష్యత్‌లో కొత్త ఆవిష్కరణలను సృష్టించే వీలు కలుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ మండల అరుణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- **మైలవరం:** విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తి కలిగి ఉండాలని వివేకానంద హైస్కూల్ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ ఎం. శ్రీనివాసరావు, పి. రాజారెడ్డి అన్నారు. మైలవరం వివేకానంద స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించిన పలు ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలని, సమాజానికి పనికి వచ్చే ఆవిష్కరణలు విద్యార్థి దశ నుంచే చేయాలని సూచించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలను కళాశాల చైర్మన్ లకిరెడ్డి ప్రసాదరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందాలి

తిరువూరు: సర్ సీవీ రామన్ జయంతి సందర్భంగా తిరువూరులోని పలు విద్యా సంస్థల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. శ్రీనిధి స్కూల్‌లో విద్యార్థులు రూపొందించిన పలు ప్రయోగాలను ప్రదర్శించారు. వైద్య నిపుణులు మధుకీర్తి మాట్లాడుతూ నిత్య జీవితంలో సైన్స్ ఆవశ్యకతను వివరించారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ కిశోర్, ప్రిన్సిపాల్ వెంకట నారాయణ, చైర్మన్ సురేష్ బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలల్లో రామన్ జయంతి నిర్వహించారు.


మైలవరం వివేకానంద స్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న విద్యార్థులు


తిరువూరు శ్రీనిధి స్కూల్లో ప్రాజెక్టులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

లక్ష్మీపురంలో..

లక్ష్మీపురం(తిరువూరురూరల్): మండలంలోని లక్ష్మీపురం ఎంపీయూపీ స్కూల్‌లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు పలు ప్రాజెక్టులను ప్రదర్శించారు. నీటితో ఉన్న పేపర్ కప్పును నీటితో ఉన్న బెలూన్‌ను ఎంతసేపు మంట మీద ఉంచినా కాలకపోవడం, ఉప్పు నీటిలో మంచి గుడ్డు తేలడం, అయస్కాంతంతో ఉత్తర, దక్షిణ ధ్రువాలను తెలుసుకోవడం, లిట్మస్ పేపరుతో ఆమ్ల, క్షారాలను గుర్తించడం తదితర ప్రయోగాలలో విద్యార్థులు ప్రతిభ చూపారు. తక్కువ ఖర్చుతో సర్ సీవీ రామన్ కాంతి మీద చేసిన ప్రయోగాలు, తద్వారా నోబెల్ బహుమతి సాధించిన విధానాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. హరికృష్ణ విద్యార్థులకు వివరించారు.


జి.కొండూరులో సైన్సు ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ లక్ష్మీతిరుపతమ్మ


త్రివిధ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న డీవైఈఓ ఎం. సేవియా

- **నూజివీడు:** విద్యార్థులు పరిశోధనల వైపు దృష్టి సారించేలా ఉపాధ్యాయులు బోధించాలని డీవైఈఓ ఎం. సేవియా అన్నారు. పట్టణంలోని త్రివిధ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ సెంటర్‌ను డీవైఈఓ శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రిన్సిపాల్ సబ్బినేని శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- **ఆగిరిపల్లి:** సమాజానికి దిక్సూచిలా విద్యార్థులు ఎదగాలని ఎంఈఓ కొవ్వలి ఆనంద్ కుమార్ అన్నారు. స్థానిక వెంకటేశ్వర పబ్లిక్ స్కూల్లో విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్ట్‌ను ఎంఈఓ ఆనంద్ కుమార్ పరిశీలించారు. ఈదర జెడ్పీ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయిని శారద ఆధ్వర్యంలో విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ నమూనాలు ఆకట్టుకున్నాయి.

స్మార్ట్‌ఫోన్ల వాడకంతో మానసిక సమస్యలు

కొండపల్లి(ఇబ్రహీంట్నం): చిన్నారులు స్మార్ట్‌ఫోన్లు వాడటం వలన మానసిక సమస్యలకు గురవుతున్నారని నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ ఏరియా కో–ఆర్డినేటర్ ప్రియాంక అన్నారు. కొండపల్లి రాజీవ్‌నగర్‌లో అంగన్‌వాడీ సిబ్బందికి సోషల్ మీడియా, మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నిత్యజీవితంలో చాలామంది విద్యార్థులు, చిన్నారులు స్మార్ట్ ఫోన్లకు బానిలవుతున్నారన్నారు. మత్తు పదార్థాలు జీవితాలను నాశనం చేస్తున్నాయని చెప్పారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమాదేవి మాట్లాడుతూ సోషల్ మీడియా, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేందుకు డాక్టర్లు, స్నేహితుల సలహాలు పాటించాలని కోరారు. అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

నూజివీడు: పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో స్కిల్ హబ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐటీఐ కళాశాల ప్రధానాధికారి దేవరపల్లి భూషణం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులై 35 ఏళ్ల లోపు వయస్సు కలిగిన వారు అర్హులని చెప్పారు. ఆసక్తిగల వారు మార్చి 7వ తేదీలోగా దరఖాస్తులను ఐటీఐ కళాశాలలో అందజేయాలన్నారు.

1500 మందికి అన్నదానం

ఇబ్రహీంపట్నం: మహా శివరాత్రి వేడుకలను పురస్కరించుకుని ఫెర్రీలోని బాల త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఆలయ అర్చకుడు శివన్నారాయణ స్వామివార్లకు విశేష పూజలు, అభిషేకాలు జరిపారు. అనంతరం 1500 మందికి అన్నదానం చేశారు.

ఉద్యోగాలకు 56 మంది ఎంపిక



విస్సన్నపేట: విస్సన్నపేట వికాస్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం బయోలాజికల్ ఈ యూనిట్ బహుళజాతి ఔషధ సంస్థ ఆధ్వర్యంలో క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించారు. 56 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల చైర్మన్ నర్సిరెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

ఎంఈఓ ఆకస్మిక తనిఖీ

ముసునూరు: పదో తరగతి విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంఈఓ బీవీఎస్ సుబ్బారావు అన్నారు. ముసునూరు జెడ్పీ హైస్కూల్‌ను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివి పదో తరగతి విద్యార్థులు విజయం సాధించాలని సూచించారు. అనంతరం వెనుకబడిన విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి ఉత్తీర్ణత సాధించేందుకు అవసరమైన మెలకువలను వివరించారు. హెచ్ఎం సునీల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐదు లీటర్ల సారా స్వాధీనం

చాట్రాయి: సారా అమ్మకాల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నామని జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ అజయ్‌కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని చిత్తపూరు గ్రామంలో సారా అమ్మకాలు నిర్వహిస్తున్న బొల్లికొండ సావిత్రి వద్ద ఐదు లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఆమెకు సారా సరఫరా చేస్తున్న వడిత్యాపై కేసు నమోదు చేశామన్నారు.

21 మద్యం బాటిళ్లు స్వాధీనం

తిరువూరు: తిరువూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఎక్సైజ్ అధికారులు విస్తృత దాడులు నిర్వహించి బెల్టు దుకాణాల్లో మద్యం స్వాధీనం చేసుకున్నారు. గంపలగూడెం మండలం దుందిరాలపాడులో దుగ్గిదేవర నరసింహారావు వద్ద ఎనిమిది, అదే గ్రామంలో తేనేటి నాగోజీ నుంచి ఏడు మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని ఇరువురిపై కేసు నమోదు చేశారు. ఊటుకూరులో షేక్ లాలూ వద్ద ఆరు మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.

చంద్రుపట్లలో వైజ్ఞానిక ప్రదర్శన

చంద్రుపట్ల(విస్సన్నపేట): చంద్రుపట్ల ఎంపీయూపీ స్కూల్‌లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు రూపొందించిన పలు ప్రయోగాలను ఈ సందర్భంగా ప్రదర్శించారు. ఎంఈఓ సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని నాగ మాధురి పర్యవేక్షించారు.

అద్దె బస్సులే ఆధారం

- కాలం చెల్లిన బస్సులే అధికం
- ఐదు దశాబ్దాలైనా అభివృద్ధికి చర్యలు శూన్యం
- కలగానే దూర ప్రాంతాలకు సర్వీసుల ఏర్పాటు
- ఇదీ నూజివీడు ఆర్టీసీ బస్‌స్టాండ్ పరిస్థితి

నూజివీడు: నూజివీడు డిపోపై ఆర్టీసీ ఉన్నతాధికారులు చిన్న చూపు చూస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. 55 ఏళ్ల కిందట ఈ డిపోను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ డిపోకు అద్దె బస్సులు, కాలం చెల్లిన బస్సులే దిక్కుగా మారాయి. నూజివీడు డిపో నుంచి హైదరాబాద్, శ్రీశైలం, తిరుపతి, బెంగళూరు వంటి దూర ప్రాంతాలతో పాటు విజయవాడ, మచిలీపట్నం, ఏలూరు, గుడివాడ, చింతలపూడి, మైలవరం తదితర రూట్‌లలో బస్సు సర్వీసులు తిరుగుతున్నాయి. నూజివీడు నుంచి విజయవాడకు నాన్‌స్టాప్ సర్వీసులు ఒకప్పుడు 12 వరకు ఉండగా ఇప్పుడు ఆరు సర్వీసులు మాత్రమే తిరుగుతున్నాయి. సర్వీసులను పెంచాల్సింది పోయి రానురాను తగ్గించేస్తున్నారు.

80 బస్సుల్లో అద్దె బస్సులు 29..

ఈ డిపోలో మొత్తం 80 బస్సులు ఉండగా వాటిలో అద్దె బస్సులు 29 ఉన్నాయి. వీటిలో సూపర్ లగ్జరీ సర్వీసులు, ఎక్స్‌ప్రెస్ సర్వీసులు, పల్లె వెలుగు సర్వీసులు ఉన్నాయి. పల్లె వెలుగు సర్వీసులుగా అద్దె బస్సులను తిప్పడం వల్ల డిపోకు నష్టం తప్ప లాభం ఏమీ లేదనేది కార్మికులు పేర్కొంటున్నారు. హైదరాబాద్‌కు 11, నాన్‌స్టాప్‌లుగా 6, ఎర్రగొండపాలేనికి 8, బెంగళూరుకు 2, వైజాగ్‌కు 1, శ్రీశైలానికి 2 సర్వీసులు చొప్పున దూర ప్రాంతాలకు నడుపుతున్నారు.



నూజివీడు బస్ స్టాండ్

దూర ప్రాంతాలకు సర్వీసులేవి ?

నూజివీడు డిపో నుంచి హైదరాబాద్, బెంగళూరు, వైజాగ్‌కు తప్పితే దూర ప్రాంతాలకు సర్వీసులు నడపడం లేదు. ఎంతో కాలం నుంచి భద్రాచలానికి బస్సు సర్వీసు కావాలని ప్రజలు కోరుతున్నారు. 15 ఏళ్ల కిందట భద్రాచలానికి నడిచే సర్వీసును అప్పట్లో నిలిపివేశారు. గతంలో తిరుపతికి రెండు సర్వీసులు ఉండేవి, ఆ తరువాత తిరుపతికి వెళ్లే సర్వీసులను కూడా తొలగించారు. మాచర్లకు సర్వీసుకు అనుమతి వచ్చినప్పటికీ ఏర్పాటు చేయడం లేదు. చీరాల, నంద్యాల, కర్నూలు, వరంగల్ వంటి దూర ప్రాంతాలకు సర్వీసులు ఏర్పాటు చేయాలనే డిమాండ్ ప్రజల నుంచి వస్తున్నప్పటికీ ఆర్టీసీ ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు.

ఎక్కువ సర్వీసులు కాలం చెల్లినవే

ఏదైనా ఒక బస్సు గరిష్ఠంగా 15 లక్షల కిలో మీటర్లు మించి తిరగకూడదనేది నిబంధన. నూజివీడు డిపోలో మాత్రం 50 ఆర్టీసీ బస్సులు కాగా, వాటిలో పల్లె వెలుగు సర్వీసులుగా తిరిగేవి అధికంగా ఉన్నాయి. వీటిల్లో 15 లక్షల కిలో మీటర్లు పైగా తిరిగిన బస్సులు ఎక్కువే ఉన్నాయి. ఇతర డిపోల్లో లగ్జరీ, సూపర్ లగ్జరీ సర్వీసులుగా ఐదారు లక్షలు తిరిగిన తరువాత దాని బాడీ మార్చి ఈ డిపోకు పంపడం తప్పితే నూతన బస్సులు మాత్రం ఇవ్వడం లేదు. ఇచ్చినా అద్దె బస్సులే వస్తున్నాయి. ఈ డిపోలో డ్రైవర్లు, కండక్టర్లు కలిపి దాదాపు 230 మంది వరకు పని చేస్తున్నారు.

ఇబ్బంది లేకుండా తిప్పుతున్నాం



ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండానే సర్వీసులను తిప్పుతున్నాం. నూజివీడు–విజయవాడ మధ్య నాన్‌స్టాప్ సర్వీసులను తిప్పుతున్నాం. హైదరాబాద్‌కు ఇంద్ర, సూపర్ లగ్జరీ బస్సులను నడపడంతో పాటు ఎప్పుడూ కండిషన్‌లోనే ఉంచుతున్నాం.

–సీహెచ్ సూర్య పవన్‌కుమార్, ఆర్టీసీ డీఎం, నూజివీడు

ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

- నేటి నుంచి ప్రథమ సంవత్సర పరీక్షలు
- పట్టణంలో ఐదు పరీక్ష కేంద్రాల ఏర్పాటు

నూజివీడు: ఇంటర్ పరీక్షలను శనివారం నుంచి నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పట్టణంలోని మడుపల్లి తాతయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ శారదా జూనియర్ కళాశాల, సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల, శ్రీ సిద్ధార్థ జూనియర్ కళాశాల, వాగ్దేవి జూనియర్ కళాశాల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం 2,038 మంది, ద్వితీయ సంవత్సరం 1,450 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ప్రశ్నపత్రాలు ఇప్పటికే పోలీస్ స్టేషన్‌లలోని స్టాకు పాయింట్‌కు చేరుకున్నాయి. పరీక్ష కేంద్రాలకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్‌లను, డిపార్ట్‌మెంట్ అధికారులను, ఇన్విజిలేటర్లను నియమించారు.

ఒక్క నిమిషం లేటయినా..

ఇంటర్ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తారు. విద్యార్థులు పరీక్ష కేంద్రం వద్దకు 8.30 గంటల కల్లా చేరుకోవాలి. తొమ్మిది గంటల తరువాత పరీక్ష కేంద్రంలోకి అనుమతించమని ప్రశ్నపత్రాల కస్టోడియన్ బి. శ్రీనివాస్ తెలిపారు. ఈ దఫా అన్ని పరీక్ష కేంద్రాల్లోని ప్రతి రూమ్‌లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షలు జరుగుతున్న తీరును జిల్లా ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించేలా ఏర్పాట్లు చేశారు. ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్‌లకు సైతం తమ ఫోన్‌లను తీసుకురావడానికి అనుమతి లేదు.

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

పరీక్ష కేంద్రాల వద్ద 144వ సెక్షన్ విధించడంతో పాటు పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఏఎన్ఎంలను నియమించడంతో పాటు మంచినీటి వసతిని, ఇతర సదుపాయాలను ఏర్పాటు చేశారు.



ఇంటర్ పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసిన మడుపల్లి తాతయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల

ఇంటర్ పరీక్ష కేంద్రం మంజూరు

చాట్రాయి: చాట్రాయిలో ఇంటర్ పరీక్షా కేంద్రం మంజూరైందని వికాస్ కాలేజీ ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక వికాస్ కాలేజీలో ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిందని, ఈ కేంద్రంలో చిన్నంపేట జూనియర్ కాలేజీ, చాట్రాయి వికాస్ కాలేజీకి చెందిన 150 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని చెప్పారు.

ఏర్పాట్లు పూర్తి

మైలవరం: శనివారం నుంచి జరుగనున్న ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ రాధాకృష్ణ శుక్రవారం తెలిపారు. మైలవరం వీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలకు 227 మంది, ద్వితీయ సంవత్సరం 227 మంది, లిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్‌కు 134, ద్వితీయ సంవత్సరం 126 మంది విద్యార్థులు, ఎస్వీఆర్జీలో మొదటి సంవత్సరం 194, ద్వితీయ సంవత్సరం 188 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు వివరించారు.

క్లుప్తంగా

ముగిసిన సిలువగట్టు తిరునాళ్ల



నూజివీడు: పాపులను రక్షించేందుకు వచ్చిన ఏసుక్రీస్తు మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని విజయవాడ పీఠాధిపతి మహాఘన తెలగతోటి జోసఫ్ రాజారావు అన్నారు. సిలువగట్టు తిరునాళ్లు శుక్రవారం రాత్రితో ముగిశాయి. పట్టణంతో పాటు ఆగిరిపల్లి, నూజివీడు, ముసునూరు మండలాలకు చెందిన వందలాది మంది క్రైస్తవులు తరలివచ్చారు. సిలువ గట్టు వద్ద దివ్య బలిపూజ నిర్వహించారు. జోసఫ్ రాజారావు దివ్య బలిపూజ నిర్వహించి క్రీస్తు సందేశాన్ని అందించారు. మరియదళ సభ్యులు క్రైస్తవగీతాలు ఆలపించారు. సిలువగట్టు పుణ్యక్షేత్ర రెక్టార్ రెవ.ఫాదర్ గొర్రుముచ్చు జోసెఫ్, వికార్ ఫోరెన్ రెవ. ఫాదర్ లాం జయరాజు, రెవ.ఫాదర్ పెయ్యల మరియదాసు, రెవ. ఫాదర్ పేరం శివదత్తు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ఇబ్రహీంపట్నం: వాహన చోదకులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఇబ్రహీంపట్నం సీఐ ఎ.చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రవాణా శాఖ రూపొందించిన ట్రాఫిక్ నూతన జరిమానాలు మార్చి ఒకటి నుంచి అమలులోకి రానున్నందున జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. వాహనదారులు తమ వాహనాల రికార్డులను దగ్గర ఉంచుకోవాలని, ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ట్రాఫిక్ ఎస్ఐ లక్ష్మణరావు పర్యవేక్షణలో వాహనాల తనిఖీలు జరుగుతాయని చెప్పారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై నూతన రవాణా చట్టం 2019 మేరకు భారీగా జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

ఉపాధ్యాయుడు ప్రసాదరావుకు సన్మానం



చాట్రాయి: తాము చేసే వృత్తిలో ప్రతి ఒక్కరూ ప్రజల మన్ననలు పొందాలని ఎంఈఓ-1 సర్వేశ్వరరావు అన్నారు. మండలంలోని పోలవరం కేపీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు పగుట్ల ప్రసాదరావు పదవీ విరమణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సర్వేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని చెప్పారు. అనంతరం ప్రసాదరావు దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 ఎస్వీ బ్రహ్మాచారి, హెచ్ఎం ఆర్.నాగేశ్వరరావు, మరిడి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): సైన్స్ ద్వారానే శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధ్యమని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.శ్రీనివాస్, మురళీధర్ అన్నారు. కొండపల్లి జేవీవీ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ప్రముఖ సర్జన్ డాక్టర్ మామిడి సీతారామారావు మాట్లాడుతూ విద్యార్థులు మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలకు పుస్తకాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన మ్యాజిక్ ఆకట్టుకుంది. జేవీవీ జిల్లా అధ్యక్షుడు మురళీమోహన్, ఉపాధ్యక్షుడు కామేశ్వరరావు, రాష్ట్ర సభ్యుడు చింతా రవి స్థానిక కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రేపటి నుంచి అధ్యయనోత్సవాలు

తిరువూరు: స్థానిక శ్రీరాజ్యలక్ష్మి సమేత రంగనాయకస్వామి ఆలయంలో మార్చి 2 నుంచి స్వామివారి కల్యాణోత్సవాలు ప్రారంభమవుతాయని ఆలయ ధర్మకర్త దారా రంగారావు తెలిపారు. మార్చి 2, 3, 4 తేదీల్లో నమ్మాళ్వార్ల అధ్యయనోత్సవాలు ప్రతి రోజూ సాయంత్రం 6 గంటలకు నిర్వహిస్తామని, భక్తులు పాల్గొనాలని కోరారు.

సివిల్ సప్లయీస్ గోదాము తనిఖీ

విస్సన్నపేట: విస్సన్నపేటలోని పౌరసరఫరాల శాఖ మండల స్థాయి స్టాక్ పాయింట్‌ను తిరువూరు ఆర్డీఓ మాధురి శుక్రవారం తనిఖీ చేశారు. గోదాములోని రేషన్ బియ్యం ఇతర సరుకుల స్టాకు వివరాలను పరిశీలించారు. స్టాక్ పాయింట్‌లోని నిల్వలకు, రిజిస్టర్లలో నమోదు చేసిన వివరాలతో సరిచూసి సిబ్బందికి సూచనలిచ్చారు. సకాలంలో చౌకధరల దుకాణాలకు నిత్యావసర సరుకులను తరలించాలని ఆదేశించారు.

జీవాల మందులు అందుబాటులో ఉంచాలి

విస్సన్నపేట: జీవాలకు వచ్చే సీజనల్ వ్యాధుల నివారణకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని సీపీఎం మండల కార్యదర్శి వి. నాగరాజు డిమాండ్ చేశారు. విస్సన్నపేట పశువుల ఆసుపత్రిలో జీవాలకు అవసరమైన వ్యాక్సిన్లు, మందులు సరఫరా చేయకపోవడంపై సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం రైతులు ఆందోళన నిర్వహించారు. అన్ని మందులు, వ్యాక్సిన్లు పశువుల ఆసుపత్రిలో ఉచితంగా అందజేయాలని కోరుతూ వైద్యాధికారికి వినతిపత్రం సమర్పించారు. సీపీఎం పట్టణ కార్యదర్శి జ్ఞానరత్నం, ఏడుకొండలు, సీఐటీయూ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణలతో ప్రగతి

ఎంపీపీ లక్ష్మీతిరుపతమ్మ

జి.కొండూరు: నూతన ఆవిష్కరణలతో ప్రగతి సాధ్యమని, విద్యార్థులు ఆ దిశగా కృషి చేయాలని ఎంపీపీ వేములకొండ లక్ష్మీతిరుపతమ్మ అన్నారు. జాతీయ సైన్సు డే ను పురస్కరించుకొని స్థానిక వివేకానంద ఇంగ్లిష్ మీడియం హైస్కూల్లో శుక్రవారం నిర్వహించిన సైన్సు ఎగ్జిబిషన్‌ను ఎంపీపీ పరిశీలించారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాల విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ మాట్లాడుతూ పాఠశాల దశ నుంచి విద్యార్థులు సైన్సుపై ఆసక్తిని పెంచుకోవడం వల్ల భవిష్యత్‌లో కొత్త ఆవిష్కరణలను సృష్టించే వీలు కలుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ మండల అరుణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- **మైలవరం:** విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తి కలిగి ఉండాలని వివేకానంద హైస్కూల్ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ ఎం. శ్రీనివాసరావు, పి. రాజారెడ్డి అన్నారు. మైలవరం వివేకానంద స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించిన పలు ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ల రవి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలని, సమాజానికి పనికి వచ్చే ఆవిష్కరణలు విద్యార్థి దశ నుంచే చేయాలని సూచించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలను కళాశాల చైర్మన్ లకిరెడ్డి ప్రసాదరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందాలి

తిరువూరు: సర్ సీవీ రామన్ జయంతి సందర్భంగా తిరువూరులోని పలు విద్యా సంస్థల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. శ్రీనిధి స్కూల్‌లో విద్యార్థులు రూపొందించిన పలు ప్రయోగాలను ప్రదర్శించారు. వైద్య నిపుణులు మధుకీర్తి మాట్లాడుతూ నిత్య జీవితంలో సైన్స్ ఆవశ్యకతను వివరించారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ కిశోర్, ప్రిన్సిపాల్ వెంకట నారాయణ, చైర్మన్ సురేష్ బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలల్లో రామన్ జయంతి నిర్వహించారు.



మైలవరం వివేకానంద స్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న విద్యార్థులు



తిరువూరు శ్రీనిధి స్కూల్లో ప్రాజెక్టులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

లక్ష్మీపురంలో..

లక్ష్మీపురం(తిరువూరురూరల్): మండలంలోని లక్ష్మీపురం ఎంపీయూపీ స్కూల్‌లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు పలు ప్రాజెక్టులను ప్రదర్శించారు. నీటితో ఉన్న పేపర్ కప్పును నీటితో ఉన్న బెలూన్‌ను ఎంతసేపు మంట మీద ఉంచినా కాలకపోవడం, ఉప్పు నీటిలో మంచి గుడ్డు తేలడం, అయస్కాంతంతో ఉత్తర, దక్షిణ ధ్రువాలను తెలుసుకోవడం, లిట్మస్ పేపరుతో ఆమ్ల, క్షారాలను గుర్తించడం తదితర ప్రయోగాలలో విద్యార్థులు ప్రతిభ చూపారు. తక్కువ ఖర్చుతో సర్ సీవీ రామన్ కాంతి మీద చేసిన ప్రయోగాలు, తద్వారా నోబెల్ బహుమతి సాధించిన విధానాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. హరికృష్ణ విద్యార్థులకు వివరించారు.



జి.కొండూరులో సైన్సు ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ లక్ష్మీతిరుపతమ్మ



త్రివిధ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న డీవైఈఓ ఎం. సేవియా

- **నూజివీడు:** విద్యార్థులు పరిశోధనల వైపు దృష్టి సారించేలా ఉపాధ్యాయులు బోధించాలని డీవైఈఓ ఎం. సేవియా అన్నారు. పట్టణంలోని త్రివిధ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన సైన్స్ సెంటర్‌ను డీవైఈఓ శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రిన్సిపాల్ సబ్బినేని శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
- **ఆగిరిపల్లి:** సమాజానికి దిక్సూచిలా విద్యార్థులు ఎదగాలని ఎంఈఓ కొవ్వలి ఆనంద్ కుమార్ అన్నారు. స్థానిక వెంకటేశ్వర పబ్లిక్ స్కూల్లో విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్ట్‌ను ఎంఈఓ ఆనంద్ కుమార్ పరిశీలించారు. ఈదర జెడ్పీ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయిని శారద ఆధ్వర్యంలో విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ నమూనాలు ఆకట్టుకున్నాయి.

టైలర్ల సమస్యలు పరిష్కరించాలి

తిరువూరు: టైలర్స్ దినోత్సవ సందర్భంగా తిరువూరులో శుక్రవారం టైలరింగ్ వృత్తిదారులు ప్రదర్శన నిర్వహించారు. చీరాల సెంటరు నుంచి ప్రధాన వీధుల మీదుగా షాదీఖానా వరకు ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ టైలర్లు ఎదుర్కొనే సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులు, టైలర్లు పాల్గొన్నారు.

టైలర్లకు పింఛన్ ఇవ్వాలని వినతి

చాట్రాయి: దర్జీల జీవితాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం పింఛన్ సౌకర్యం కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము ఆనందం విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండలంలోని చిన్నంపేట గ్రామంలో నిర్వహించిన టైలర్స్ డే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళలు ఇంటి వద్ద మిషన్ కుట్టుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. రెడీమేడ్ దుస్తులు అందుబాటులోకి రావడంతో టైలరింగ్ వృత్తికి ఆదరణ తగ్గిపోయిందని చెప్పారు. టైలర్స్‌కి పింఛన్ అందించి సాయం చేయాలని, ఉచితంగా కుట్టు మిషన్లు ఇవ్వాలని కోరారు.



తిరువూరులో ప్రదర్శన నిర్వహిస్తున్న టైలర్లు



చిన్నంపేటలో టైలర్స్ దినోత్సవంలో పాల్గొన్న టైలర్లు

దాసిరెడ్డి అనిల్‌కుమార్, సెక్రటరీ షేక్ షబ్బీర్ పాల్గొన్నారు.

- **నూజివీడు:** యూనియన్ పటిష్ఠంగా ఉంటేనే దర్జీల సంక్షేమం సాధ్యమవుతుందని టైలర్స్, వర్కర్స్ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు ఎండీ రఫీ అన్నారు. టైలర్స్ డే సందర్భంగా పట్టణంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. కుట్టు మెషిన్‌ను కనుగొన్న విలియమ్ హోవే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. టైలర్ మల్లెపూడి నాగరాణిని సన్మానించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు

మానసిక ఆరోగ్యంపై అవగాహన

కిలేశపురం(ఇబ్రహీంపట్నం): కిలేశపురంలో అంగనవాడీ కార్యకర్తలకు మానసిక ఆరోగ్యంపై వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వాసవ్య మహిళా మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ రామారావు మాట్లాడుతూ వివిధ గ్రామాల్లో అంగన్‌వాడీ సిబ్బంది ద్వారా 450 మంది మానసిక అనారోగ్యాలకు గురైన వారిని గుర్తించి కౌన్సెలింగ్, వైద్యం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేశామని వివరించారు. మానసిక ఆరోగ్యం దెబ్బతింటే శారీర ఆరోగ్యంపై ప్రభావం పడుతుందన్నారు. పలువురు ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగనవాడీ సిబ్బంది పాల్గొన్నారు.



మానసిక అనారోగ్యానికి గురైన వారికి సేవలు అందిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీలు

స్మార్ట్‌ఫోన్ల వాడకంతో మానసిక సమస్యలు

కొండపల్లి(ఇబ్రహీంట్నం): చిన్నారులు స్మార్ట్‌ఫోన్లు వాడటం వలన మానసిక సమస్యలకు గురవుతున్నారని నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ ఏరియా కో–ఆర్డినేటర్ ప్రియాంక అన్నారు. కొండపల్లి రాజీవ్‌నగర్‌లో అంగన్‌వాడీ సిబ్బందికి సోషల్ మీడియా, మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నిత్యజీవితంలో చాలామంది విద్యార్థులు, చిన్నారులు స్మార్ట్ ఫోన్లకు బానిలవుతున్నారన్నారు. మత్తు పదార్థాలు జీవితాలను నాశనం చేస్తున్నాయని చెప్పారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమాదేవి మాట్లాడుతూ సోషల్ మీడియా, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేందుకు డాక్టర్లు, స్నేహితుల సలహాలు పాటించాలని కోరారు. అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

1500 మందికి అన్నదానం

ఇబ్రహీంపట్నం: మహా శివరాత్రి వేడుకలను పురస్కరించుకుని ఫెర్రీలోని బాల త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఆలయ అర్చకుడు శివన్నారాయణ స్వామివార్లకు విశేష పూజలు, అభిషేకాలు జరిపారు. అనంతరం 1500 మందికి అన్నదానం చేశారు.

ఎంఈఓ ఆకస్మిక తనిఖీ

ముసునూరు: పదో తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఎంఈఓ బీవీఎస్ సుబ్బారావు అన్నారు. ముసునూరు జెడ్పీ హైస్కూల్‌ను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివి పదో తరగతి విద్యార్థులు విజయం సాధించాలని సూచించారు. అనంతరం వెనుకబడిన విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి ఉత్తీర్ణత సాధించేందుకు అవసరమైన మెలకువలను వివరించారు. హెచ్ఎం సునీల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

నూజివీడు: పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో స్కిల్ హబ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐటీఐ కళాశాల ప్రధానాధికారి దేవరపల్లి భూషణం శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులై 35 ఏళ్ల లోపు వయస్సు కలిగిన వారు అర్హులని చెప్పారు. ఆసక్తిగల వారు మార్చి 7వ తేదీలోగా దరఖాస్తులను ఐటీఐ కళాశాలలో అందజేయాలన్నారు.

ఉద్యోగాలకు 56 మంది ఎంపిక

విస్సన్నపేట: విస్సన్నపేట వికాస్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం బయోలాజికల్ ఈ యూనిట్ బహుళజాతి ఔషధ సంస్థ ఆధ్వర్యంలో క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించారు. 56 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల చైర్మన్ నర్సిరెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

చంద్రుపట్లలో వైజ్ఞానిక ప్రదర్శన

చంద్రుపట్ల(విస్సన్నపేట): చంద్రుపట్ల ఎంపీయూపీ స్కూల్‌లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు రూపొందించిన పలు ప్రయోగాలను ఈ సందర్భంగా ప్రదర్శించారు. ఎంఈఓ సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని నాగమాధురి పర్యవేక్షించారు.

70 మందికి నేత్ర వైద్య పరీక్షలు

కాకర్ల(తిరువూరురూరల్): సుంకర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాకర్లలో శుక్రవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. నిడదవోలు లయన్స్ క్లబ్ నేత్ర వైద్యశాల వైద్యులు 70 మంది రోగులను పరీక్షించి అవసరమైన వారికి మందులు అందజేశారు. శస్త్రచికిత్స అవసరమున్న వారిని గుర్తించి నిడదవోలుకు తరలించారు. ఆపరేషన్ అనంతరం ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ట్రస్ట్ ఆర్గనైజర్లు సుంకర సూర్యప్రకాశరావు, కృష్ణమోహనరావు పర్యవేక్షించారు.

ఐదు లీటర్ల సారా స్వాధీనం

చాట్రాయి: సారా అమ్మకాల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నామని జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ అజయ్‌కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని చిత్తపూరు గ్రామంలో సారా అమ్మకాలు నిర్వహిస్తున్న బొల్లికొండ సావిత్రి వద్ద ఐదు లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఆమెకు సారా సరఫరా చేస్తున్న వడిత్యాపై కేసు నమోదు చేశామన్నారు.

21 మద్యం బాటిళ్లు స్వాధీనం

తిరువూరు: తిరువూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఎక్సైజ్ అధికారులు విస్తృత దాడులు నిర్వహించి బెల్టు దుకాణాల్లో మద్యం స్వాధీనం చేసుకున్నారు. గంపలగూడెం మండలం దుందిరాలపాడులో దుగ్గిదేవర నరసింహారావు వద్ద ఎనిమిది, అదే గ్రామంలో తేనేటి నాగోజీ నుంచి ఏడు మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని ఇరువురిపై కేసు నమోదు చేశారు. ఊటుకూరులో షేక్ లాలూ వద్ద ఆరు మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.